షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 10 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



“ ఆఖరి సమరంలో నాటకీయతకు లోటు లేదు! ఉత్కంఠ తప్పలేదు! స్పిన్నర్ల మ్యాజిక్‌తో, రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలవోకగా గెలిచేలా కనిపించిన భారత్.. అనూహ్యంగా చిక్కుల్లో పడింది. ప్రత్యర్థిని 251కే పరిమితం చేసి, ఛేదనలో వికెట్ కోల్పోకుండా సునాయాసంగా వంద దాటేసిన జట్టు ఒక్కసారిగా కుదుపునకు గురైంది. చకచకా మూడు వికెట్లు కోల్పోయిన తరుణాన సింగిల్స్ తీయడమే కష్టంగా మారగా.. శ్రేయస్ ఆపద్బాంధవుడే అయ్యాడు. తీవ్ర ఒత్తిడిలో అక్షర్ చేసిన 29, హార్దిక్ కొట్టిన 18, రాహుల్ అజేయ 34 కూడా అంతే అమూల్యమైనవి. టోర్నీ ఆద్యంతం ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన టీమ్‌ఇండియా.. అజేయంగా కప్పునందుకుంది.

11

# సాధించాం!

## రసవత్తర ఫైనల్లో కివీస్‌పై విజయం

భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ.. చెలరేగిన రోహిత్.. రాణించిన శ్రేయస్

స్పిన్నర్ల విజృంభణ జా సత్తా చాటిన రోహిత్.. భారత్‌కు - రూ. 19.4 కోట్లు.. న్యూజిలాండ్‌కు - రూ. 9.7 కోట్లు



### బీసీలు ఎదగకుండా
# అడ్డుకునే కుట్ర

- 42 శాతం రిజర్వేషన్లను ఆదిలోనే అడ్డుకునే ప్రయత్నాలు
- అఖిలభారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్‌రెడ్డి
- అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపితే మోదీ మెడపై కత్తి పెట్టినట్లే.. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది
- మా సర్వే తప్పని ఏవిధంగా చెబుతున్నారో పక్కా ఆధారాలతో రావాలన్నాం.. మా సవాల్ స్వీకరించకుండా బీజేపీ, బీఆర్ఎస్ తప్పించుకుంటున్నాయి

2

# అభ్యర్థిత్వం అనూహ్యం

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా
## విజయశాంతి, అద్దంకి, శంకర్‌నాయక్

- ఎమ్మెల్యే కోటా అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం
- ఒక సీటు మిత్రపక్షం సీపీఐకి కేటాయింపు
- అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ సామాజిక న్యాయం
- ఎస్సీ, ఎస్టీతోపాటు మహిళకు సీటు కేటాయింపు
- అనూహ్యంగా తెరపైకి రాములమ్మ పేరు



హైదరాబాద్/న్యూఢిల్లీ/నల్లగొండ, షణ్ముఖ వెలుగు

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 పార్టీలూ అనూహ్యంగా అభ్యర్థిత్వాలను ప్రకటించాయి! కాంగ్రెస్ తన అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్‌లను ప్రకటించింది! ఇక, ఎప్పటి నుంచో అధ్యక్షా.. అనాలని కోరుకుంటున్న దాసోజు శ్రవణ్‌ను బీఆర్ఎస్ ఎంపిక చేసింది! మిత్రపక్షం సీపీఐకి కాంగ్రెస్ ఇచ్చిన సీటులో నెల్లికంటి సత్యం పేరును ఖరారు చేసింది. ఈసారి విశేషం ఏమిటంటే.. నల్లగొండ జిల్లా జాక్‌పాట్ కొట్టడం! ఆ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్సీలు కాబోతుండడం..! కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠకు - మిగతా2లో



# నేటి నుంచే పార్లమెంటు

- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు లోక్‌సభ ఆమోదం కోరనున్న అమిత్ షా
- మణిపూర్, వక్ఫ్ బిల్లుపై సర్కారును నిలదీయనున్న ప్రతిపక్షాలు
- నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రంపైనా ఆందోళన

2

### డీలిమిటేషన్, నిర్బంధ హిందీ అమలుపై
# కేంద్రాన్ని నిలదీయాలి



- నియోజవర్గాల పునర్విభజన వల్ల నష్టపోయేదీ తమిళనాడు మాత్రమే కాదు
- బాధిత రాష్ట్రాల ఎంపీలను కలుపుకొని వెళ్లాలి
- డీఎంకే ఎంపీలకు స్టాలిన్ దిశానిర్దేశం

# ఈడీ వర్సెస్ సీఐడీ!

- ఆధారాలేవన్న సీఐడీ.. కోర్టుకు చేరిన వ్యవహారం
- ఆధారాలున్నాయి.. కేసు మూసేయవద్దన్న ఈడీ
- సీఐడీ తీరుపై హైదరాబాద్ సీపీ అసహనం
- కేసును మళ్లీ తెరవాలంటూ డీజీపీకి లేఖ

ప్రవర్తన ED నిదేశాలయ సత్యమేవ జయతే
CRIMINAL INVESTIGATION DEPARTMENT CID FIGHT CRIME & WIN

హైదరాబాద్, షణ్ముఖ వెలుగు

ఆ రెండూ నేరస్థుల పాలిట సింహస్వప్నాలుగా పేరొందిన విభాగాలే..! ఒకటి నేరాలపై రాష్ట్రస్థాయిలో అత్యున్నత దర్యాప్తు సంస్థ సీఐడీ అయితే.. రెండోది జాతీయ స్థాయిలో మనీల్యాండరింగ్, విదేశాలతో అక్రమ లావాదేవీలపై దృష్టి సారించే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)..! ఇప్పుడు ఈ రెండు విభాగాల మధ్య ఓ ఆర్థిక నేరానికి సంబంధించి పంచాయితీ మొదలైంది. ఎలాంటి ఆధారాల్లేవని, కేసును మూసివేయాలని సీఐడీ పట్టుబడుతుండగా.. ఆధారాలున్నాయి, సీఐడీ పునరాలోచించుకోవాలంటూ ఈడీ చెబుతోంది. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ కూడా సీఐడీ నిర్ణయాన్ని తప్పుబట్టడం గమనార్హం..! 2010లో ఉమ్మడి ఏపీలో ఫార్మెక్స్ ఇండియా కంపెనీ లిమిటెడ్(ఎఫ్ఐసీఎల్) గ్లోబల్ డిపాజిటరీ రిసిప్ట్స్(జీడీఆర్) కేసు సంచలనం సృష్టించింది. రూ.370 కోట్ల మేర కుంభకోణం జరిగినట్లు అప్పట్లో దర్యాప్తు అధికారులు - మిగతా3లో

# అభ్యర్థిత్వం అనూహ్యం

-మొదటిపేజీ తరువాయి

తెర పడింది. అయితే అనూహ్యంగా పార్టీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, సుదీర్ఘకాలంగా డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీ విజయశాంతి పేర్లను పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటించింది. ఒక సీటును మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఈ మేరకు ప్రతిపాదనను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ (సంస్థాగత వ్యవహారాలు) ప్రకటించారు. మొత్తం ఐదు సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా.. పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని బట్టి నాలుగు సీట్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మిత్రధర్మంలో భాగంగా ఆ పార్టీకి ఇచ్చింది. మొత్తంగా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీతోపాటు ఒక మహిళకు అవకాశం కల్పించింది.

**రేవంత్‌రెడ్డి సూచించిన అభ్యర్థులకే!**

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా తనకు కావాల్సిన వారికి దక్కించుకున్నారని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. అద్దంకి దయాకర్‌కు సరైన సమయంలో అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరించారని అంటున్నారు. వాస్తవానికి అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఉదయమే ఢిల్లీకి రావాల్సి ఉంది. అయితే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అందుబాటులో లేకపోవడంతో చివరి నిమిషంలో వారు పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లోనే అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన చర్చలు జరిపారు. ఆ మేరకే కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాగా, ఈ దఫా ఓసీలకు సీటు కేటాయించొద్దని అధిష్ఠానం నిర్ణయించడంతో ఎమ్మెల్సీ సీటుపై ఆశలు పెట్టుకున్న ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నిరాశ ఎదురైంది. ఆయనతోపాటు రేసులో చివరిదాకా ఉన్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీనియర్ నేత జెట్టి కుసుమ్‌కుమార్‌కూ నిరాశే ఎదురైంది.

**ఎట్టకేలకు అద్దంకికి అవకాశం..**



తెలంగాణ ఏర్పడిన దగ్గర్నుంచీ అద్దంకి దయాకర్‌ను ఊరిస్తూ వస్తున్న చట్టసభల్లో ప్రాతినిథ్యం.. ఎట్టకేలకు దక్కనుంది. 2014, 2018 ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దయాకర్ స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2023 ఎన్నికల్లో తుంగతుర్తి సీటును మందుల సామేలుకు ఇచ్చిన అధిష్ఠానం.. అద్దంకికి ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చింది. ఇటీవల రెండు సీట్లకు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును తొలుత అద్దంకి దయాకర్‌కు ఖరారు చేసినా.. చివరి క్షణంలో అభ్యర్థిని మార్చేసింది. ఈ దఫా ఎమ్మెల్సీ సీటు కూడా చివరి వరకూ సస్పెన్స్‌గానే నిలిచింది. ఈ సీటును మాదిగకు కేటాయించాలా.. లేక మాలకు కేటాయించాలా అన్న తర్జన భర్జన నడిచింది. ఒక దశలో మాదిగ, మాల సామాజిక వర్గాలకు చెరోటి కేటాయించాలన్న అంశంపైనా చర్చ నడిచింది. అయితే సీపీఐకి ఒక సీటు కేటాయించడంతో రెండు సామాజిక వర్గాల్లో ఒక దానికే సీటు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌తో ఫోన్ ద్వారా చర్చలు జరిపిన అధిష్ఠానం.. చివరికి అద్దంకి దయాకర్ పేరును ఖరారు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే అద్దంకి దయాకర్‌కు అభ్యర్థిత్వం లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన దయాకర్ అద్దంకి దయాకర్ విద్యార్థి దశ నుంచి సామాజిక, విద్యార్థి ఉద్యమాల్లో పనిచేశారు.

**అధిష్ఠానం ఆశీర్వాదంతో విజయశాంతి**

తొలుత వెండితెరపై, ఆ తర్వాత రాజకీయాల్లోనూ ఫైర్‌బ్రాండ్‌గా కొనసాగిన విజయశాంతి.. ఎమ్మెల్సీ అభ్యర్థుల రేసులో అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఇటీవల ఆమె అధిష్ఠానం పెద్దలను కలిసి తన అభ్యర్థిత్వం కోసం ప్రయత్నాలు చేసుకున్నారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సోనియా సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన విజయశాంతి.. 2018 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరారు. అయితే ఆ పార్టీ రాజకీయాల్లో ఇమడలేక 2023 ఎన్నికలకు ముందు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆమె చేరే సమయంలోనే పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీ సీటు ఇస్తామని అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే హామీ ఇచ్చారు. అధిష్ఠానాన్ని కలిసిన విజయశాంతి ఈ హామీని గుర్తు చేసినట్లు చెబుతున్నారు. ఈ హామీతోపాటు బీసీ మహిళ కోటాలో విజయశాంతిని అభ్యర్థిగా అధిష్ఠానం నిర్ణయించింది. అయితే విజయశాంతిని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆమె మూలాలకు సంబంధించిన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. 2005లో తల్లి తెలంగాణపార్టీని స్థాపించిన తొలిరోజుల్లో తన స్వస్థలం ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం రామన్నగూడెంగా విజయశాంతి ప్రకటించుకున్న సంగతి తెలిసిందే.

**సామాన్య కార్యకర్త నుంచి ఎదిగిన శంకర్‌నాయక్**

కేతావత్ శంకర్‌నాయక్.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగారు. ప్రస్తుతం నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్‌నాయక్.. జానారెడ్డికి సన్నిహితుడిగా పేరుంది. దీనికితోడు టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్ ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచారు. పార్టీలో 30ఏళ్ల సీనియారిటీ ఉండడం కూడా శంకర్‌నాయక్‌కు కలిసొచ్చింది. శంకర్‌నాయక్ స్వగ్రామం నల్లగొండ జిల్లాలోని కేతావత్ తండా. డిగ్రీ పూర్తయిన వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన శంకర్‌నాయక్ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. సొంత మండలం దామరచర్ల నుంచి రెండు పర్యాయాలు జడ్పీటీసీ సభ్యుడిగా, ఒక పర్యాయం ఎంపీపీగా ఎన్నికయ్యారు. మూడు పర్యాయాలూ జనరల్ స్థానం నుంచే శంకర్‌నాయక్ ఎన్నికవడం రాజకీయాల్లో అప్పట్లో విశేషంగా చెప్పుకొన్నారు.

**నామినేషన్ల దాఖలుకు నేడే ఆఖరు**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు సోమవారం సాయంత్రం 3 గంటలకు ముగియనుంది. ఇప్పటి దాకా 4 నామినేషన్లు దాఖలైనా.. వాటిలో ఒక్కటీ ప్రధాన పార్టీల నుంచి వచ్చినవి కావు. ఈ నామినేషన్లు.. స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడం లాంఛనమే. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలకు అభ్యర్థులను ప్రతిపాదించేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోవడంతో ఆ రెండు పార్టీలూ తమ అభ్యర్థులను రంగంలోకి దింపే అవకాశం లేదు. బీజేపీ.. తన అభ్యర్థిని రంగంలోకి దించాలంటే బీఆర్ఎస్ మద్దతు తీసుకోవడం ఒక్కటే మార్గం. అయితే బీఆర్ఎస్ మద్దతు తీసుకునే ప్రసక్తే ఉండదంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇక ఎంఐఎం తన అభ్యర్థిని రంగంలోకి దింపాలంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఒకరి మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులను ప్రకటించి, ఒకటి సీపీఐకి ఇవ్వడంతో ఆ పార్టీ మద్దతు ఎంఐఎంకు లభించే అవకాశం లేదు.

## ఈడీ వర్సెస్ సీఐడీ!

-మొదటిపేజీ తరువాయి

తేల్చారు. కేసును సీఐడీకి బదిలీ చేశారు. ఇప్పుడు ఈ కేసు హాట్‌టాపిక్‌గా మారింది. సరైన ఆధారాల్లేనందున కేసును మూసివేయాలంటూ సీఐడీలోని ఆర్థిక నేరాల విభాగం(ఈవోడబ్ల్యూ) గత ఏడాది అక్టోబరులో ఎల్‌బీనగర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విషయం తెలుసుకున్న ఈడీ.. సీఐడీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 5న ప్రొటెస్ట్ పిటిషన్ వేసింది. "ఈ కేసులో ఇప్పటికే రెండు దఫాలుగా రూ.124.79 కోట్ల ఆస్తులను అటాచ్ చేశాం. అవన్నీ నిందితులైన కంపెనీ ప్రమోటర్లు, ఫండ్ రెగ్యులేటర్లు అయిన లండన్‌కు చెందిన అరుణ్ పంచారియా, దుబాయ్‌కి చెందిన సంజయ్ అగర్వాల్, హైదరాబాద్‌లో నివసించే ఎం.శ్రీనివాసరెడ్డి, ఎం.మల్లారెడ్డిలకు సంబంధించిన ఆస్తులు" అని ప్రొటెస్ట్ పిటిషన్‌లో ఈడీ స్పష్టం చేసింది. నేరాన్ని నిరూపించేందుకు అన్ని ఆధారాలున్నాయని, నిందితులు ఫెమా నిబంధనలను ఉల్లంఘించారనడానికి సాక్ష్యాలున్నాయని పేర్కొంది. ఇప్పటికే ఫార్మెక్స్ ఇండియా ఆర్థిక సలహాదారు అగర్వాల్‌తోపాటు.. పలువురిని అరెస్టు చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చింది. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ సైతం సీఐడీ నిర్ణయంపై విస్మయం వ్యక్తం చేస్తూ, ఫార్మెక్స్ ఇండియా కేసును మళ్లీ తెరవాలని.. తెలంగాణ డీజీపీకి లేఖ రాశారు. ఒక కేసుకు సంబంధించి ఇన్ని విభాగాల మధ్య విభేదాలుండడం ఇదే మొదటిసారి..!

**నిర్ధారించిన సెబీ**

సెబీ కూడా 2020 జూలై 15న జీడీఆర్ మోసాన్ని నిర్ధారిస్తూ తీర్పునిచ్చింది. ఫార్మెక్స్ ఇండియా సంస్థ మోసపూరితంగా వ్యవహరించి జీడీఆర్‌లను దుర్వినియోగం చేసిందనీ, షెల్ కంపెనీల ద్వారా లావాదేవీలు జరిగాయని స్పష్టం చేసింది. ఈ కంపెనీని స్టాక్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల్లో పాల్గొనకుండా నిషేధించింది. కంపెనీ డైరక్టర్లు ఎం.శ్రీనివాసరెడ్డి, అరుణ్ పచారియా, వింటేజ్ ఎఫ్‌జడ్‌ఈలు ఈ మోసానికి పాల్పడ్డారని తేల్చిచెబుతూ.. ఫార్మెక్స్ ఇండియాకు రూ.50 లక్షల జరిమానా విధించింది. సెబీ తన తీర్పులో పలు అంశాలను ప్రముఖంగా ఎత్తిచూపింది. అవి.. ఫార్మెక్స్ ఇండియా లిమిటెడ్(ఎఫ్ఐఎల్) కంపెనీ 71.91 మిలియన్ విలువైన(నాటి విలువ రూ.370కోట్లు) 51 లక్షల జీడీఆర్‌లను జారీ చేసింది. వీటిని వింటేజ్ ఎఫ్‌జడ్‌ఈ సబ్‌స్క్రైబ్ చేసింది. ఆ తర్వాత వింటేజ్ కంపెనీ దుబాయ్‌లోని ఈరం బ్యాంకులో జీడీఆర్‌లను తనఖా పెట్టి.. రుణం తీసుకుంది. అరుణ్ పచారియా ఈ రుణాన్ని వివిధ కంపెనీలకు మళ్లించారు. దీనివల్ల ఎఫ్ఐఎల్, దాని షేర్ హోల్డర్లకు 72.20 మిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లింది. ఈ మోసపూరిత వ్యవహారంలో కేవలం ఎఫ్ఐఎల్, వింటేజ్ మాత్రమే కాకుండా ప్రాస్పెక్ట్ కాపిటల్ లిమిటెడ్, జాన్ బెహర్, నితీశ్ బన్‌గెరా, ఫండ్ మేనేజర్లు అయిన ఇండియా ఫోకస్ కార్డినల్ ఫండ్, హై బ్లూస్కై ఎమర్జింగ్ మార్కెట్ ఫండ్ పాత్ర ఉంది.

## బీసీలు ఎదగకుండా అడ్డుకునే కుట్ర

హైదరాబాద్

రాష్ట్రంలో బీసీలు ఎదగకుండా, వారికి 42 శాతం రిజర్వేషన్లు అందకుండా ఆదిలోనే అడ్డుకునే కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే అన్ని విధాలా అభివృద్ధి చెందుతారని.. దానితో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని పేర్కొన్నారు. దీనివల్లే ఆయా పార్టీల నేతలు లేనిపోని అపోహలు సృష్టించి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ఆ ప్రయత్నాలను బీసీలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. "రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సమాచారమంతా అధికారికంగా సేకరించినదే. ఇంటి యజమాని ధ్రువీకరణ కూడా తీసుకున్నాం. ఈ సర్వేలో బీసీల జనాభా 56.33 శాతం ఉన్నట్టు తేలింది. గతంలో కేసీఆర్ హయాంలో చేసిన సర్వేలో బీసీల జనాభా 51శాతమే లెక్కించారు. ఇప్పుడు 5.33 శాతం పెరిగింది. కేసీఆర్ సర్వేలో అగ్రకులాల జనాభా శాతం 21శాతం ఉన్నట్టు చెబితే.. మా సర్వేలో 15.28 శాతమేనని తేలింది. ప్రతి కోణంలో సర్వే చేసి గణాంకాలను క్రోడీకరించాం. అసెంబ్లీలో బిల్లు పెడతాం..: బీసీలకు ఇచ్చిన హామీలో భాగంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. త్వరలో అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తాం. పార్లమెంటులో ఈ బిల్లుకు ఆమోదం తెలిపిన వెంటనే రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి ఇవ్వడమంటే మోదీ మెడ మీద కత్తిపెట్టినట్టే. కచ్చితంగా మన డిమాండ్‌ను ఆమోదించాల్సిందే.

బీసీల కోసం ప్రజాప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొందరు ఓర్వలేకపోతున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వస్తే వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతారనే భయం ప్రతిపక్ష పార్టీలకు పట్టుకుంది. బీసీలు ఎదిగితే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అందుకే బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు ఆదిలోనే అడ్డుకునే కుట్ర చేస్తున్నాయి. ఈ పరిస్థితులను బీసీలంతా గుర్తించాలి.

నన్ను ఎప్పుడైనా కలవచ్చు..: తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతోనే ముఖ్యమంత్రి అయ్యాను. ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా కర్తవ్యం. అందుకోసం



24గంటలు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను. గత ప్రభుత్వంలో సీఎంను కలవాలంటే పెద్ద సాహసంగా ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎప్పుడైనా నన్ను కలవచ్చు. మీ సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చి.. వాటిని పరిష్కరింపజేసుకునే బాధ్యత మీదే. తెలంగాణ సాధన కోసం పోరాడిన పద్మశాలి ముద్దు బిడ్డ కొండాలక్ష్మణ్ బాపూజీని పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు.

ప్రజాప్రభుత్వం ఏర్పాటు కాగానే.. కేంద్రంతో మాట్లాడి 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేశాం. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతాం. టైగర్ నరేంద్రకు యూపీఏ ప్రభుత్వం కేంద్ర మంత్రి పదవి ఇస్తే... ధృతరాష్ట్రుడి కౌగిలి మాదిరిగా కేసీఆర్ ఆయనను ఖతం చేశారు. కులవృత్తిపై ఆధారపడిన పద్మశాలీలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నాం. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను మహిళలు కట్టుకోలేదు. అవి పొలాల దగ్గర కట్టడానికే పనికి వచ్చాయి. అందుకే అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీ ఆపివేశాం. మహిళా సంఘాల్లోని వారికి మంచి చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. రూ.600 కోట్ల విలువైన 1.30 కోట్ల చీరల ఆర్డర్లను నేతన్నలకు ఇస్తున్నాం. తెలంగాణ పద్మశాలీలు ఇతర రాష్ట్రాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రూ.కోటితో షోలాపూర్‌లో పద్మశాలీల ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మించేందుకు సహకరిస్తాం.." అని సీఎం రేవంత్ వెల్లడించారు.

**చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేస్తున్నాం: మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ బడ్జెట్‌లోనే వారి రుణాలను మాఫీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజల కష్టాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. పద్మశాలీలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు వినూత్న పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని చెప్పారు.

**మగ్గంపై చీర నేసిన సీఎం**

సీఎం రేవంత్ తొలుత ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అక్కడ సిద్ధం చేసిన చేనేత మగ్గంపై చీర నేశారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధా రాణి, అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ పద్మశాలి సంఘం ప్రతినిధులు అంబటి శ్రీనివాస్, మురళీధర్, గడ్డం జగన్నా థం, కన్నెగట్ల స్వామి, టీపీసీసీ చేనేత విభాగం అధ్యక్షుడు గూడూరి శ్రీనివాస్, మచ్చ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 10.03.25 సోమవారం



## సిఎంకు స్వాగతం పలికిన వరికుంట్ల అనిల్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 9)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం చేరుకున్నారు. ఈ క్రమంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ఆయనకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) పూల బొకే అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ బడ్జెట్

### మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం
### సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనార్టీల అభ్యున్నతికి కృషి
### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 9)

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన రంజాన్ జేబు క్యాలెండర్‌ను ఆదివారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాసాలు,పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్న ముస్లిం సోదర, సోదరీమణులకు ప్రతి ఒక్కరికీ అల్లా దయతో అంతా మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో మైనార్టీలకు అడుగడుగునా మోసమే ఎదురైందని, మైనార్టీ వర్గాలను మభ్యపెట్టి అప్పటి ప్రభుత్వం సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఇటీవలే ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ రూ. 5434 కోట్లు మొత్తాన్ని ప్రకటించడంతో మైనార్టీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు చిగురిస్తుందని అన్నారు.

**అదనంగా రూ.1058 కోట్లు**



మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణ బద్ధంగా కృషి చేస్తున్నదని, 2024-2025 బడ్జెట్లో రూ. 4376 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 1058 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.

మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ.2512 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024-2025 బడ్జెట్ లో మైనారిటీ సబ్ ప్లాన్ అమలకు రూ. 1568 కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రస్తుత బడ్జెట్లో అదనంగా రూ. 944 కోట్లు బడ్జెట్ కేటాయించడం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టం అవుతుందని తెలిపారు. (తరువాయి 4లో...)

# సాయిబాబా ఆలయ అధ్యక్షులుగా సత్యాలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 9)

కనిగిరి షిరిడీ సాయిబాబా మందిర ఆలయ కమిటీ నూతన అధ్యక్షులుగా కొప్పరపు సత్యాలు ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక బాబా ఆలయంలో దేవస్థాన కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పాలకవర్గ ఎన్నిక కు తీర్మాణం చేశారు. నూతన అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారి కొప్పరపు సత్యాలును అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు అధ్యక్షులుగా దేవకి సుబ్రహ్మణ్యం పని చేశారు. ఆయన హయాంలో ఆలయ అభివృద్ధి జరిగింది. నూతన అధ్యక్షులు సత్యాలు హయాంలో దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. అధ్యక్షునిగా ఎన్నికైన సత్యాలును పాత పాలకవర్గంతో పాటు సభ్యులు, శాశ్వత ఉభయదాతలు సాయిబాబా భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సత్యాలును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యాలు మాట్లాడుతూ భక్తులు ఆలయ సభ్యులు తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకోవడం ఆనందదాయకమన్నారు. భక్తుల విశ్వాసాన్ని పెంపొందిస్తూ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. తన తండ్రి కోటేశ్వరరావు వెంకటేశ్వరస్వామి వారి దేవస్థాన అధ్యక్షులుగా పని చేశారని, ఆయన స్ఫూర్తితో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.





# ఆ ఊరిలో ఆధార్ కార్డులు లేని వారు 108 మంది

### ఇలాంటి గ్రామాలు సర్వేపల్లి నియోజకవర్గంలో ఇంకెన్నో
### వైసీపీ పాలనలో అక్రమాలు, అవినీతి, అరాచకాలు, దోపిడీ
### పేదల సంక్షేమం పట్టని నాటి పాలకులు
### టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజనుల బాగోగులపై ప్రత్యేక దృష్టి పెట్టిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 9)

సంక్షేమ పథకాలు పొందేందుకు కనీస అవసరమైన ఆధార్ కార్డును ప్రతి గిరిజన బిడ్డకు అందించడమే లక్ష్యంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పెట్టుకున్నట్లు తెలుస్తోంది. గిరిజనుల కోసం నియోజకవర్గ స్థాయిలో వెంకటాచలంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడంతో పాటు ఇప్పటికే నాలుగు మండలాల్లోనూ ప్రత్యేక గ్రీవెన్స్‌ల నిర్వహణ ఎక్కడ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించినా, ఏ గ్రామ పర్యటనకు వెళ్లినా ఆధార్ సంబంధిత సమస్యలే ఎక్కువగా రావడంతో పరిష్కారంపై ప్రత్యేకంగా సోమిరెడ్డి దృష్టి సారించారు. ప్రతి సచివాలయం పరిధిలో గిరిజనులు, నిరుపేదలకు సంబంధించి ఉద్యోగులతో ప్రత్యేక సర్వే చేపట్టారు. ఐదేళ్లలో ఏ రోజూ ఈ సమస్యను పట్టించుకోని సచివాలయం ఉద్యోగులకు ప్రత్యేక లక్ష్యాలు ఇచ్చారు. వందలాది మందికి ఆధార్ కార్డులు లేకపోవడంతో పాటు ఎక్కువ శాతం మంది వేలిముద్రలు, తదితర వివరాలను నిర్ణీత సమయంలో అప్ డేట్ చేసుకోకపోవడంతో సస్పెన్షన్ లో ఆధార్ నంబర్లు విస్తుపోయే విషయాలు (తరువాయి 4లో...)

# జగన్ రెడ్డి అసమర్థ పాలనలో ఆరోగ్యశ్రీ వ్యవస్థ నిర్వీర్యం

### విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 9)

చిలకలూరిపేటలో ఐదేళ్లలో జగన్ మోహన్ రెడ్డి అసమర్థ పాలనలో ఆరోగ్యశ్రీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కనీసం సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు చెల్లించకపోవడంతో పేదలు వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సకాలంలో ఎల్వోసీలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తూ...పేదలకు అండగా నిలుస్తున్నారు.ఈ మేరకు ఈరోజు చిలకలూరిపేటలోని క్యాంప్ కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గంలోని అర్హులైన 11 మంది లబ్దిదారులకు వైద్య ఖర్చుల నిమత్తం రూ.24,02,826 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న 5 గురికి తక్షణ ట్రీట్‌మెంట్ నిమిత్తం రూ. 5,42,079 ఎల్వోసీ పత్రాలు అందించడం జరిగింది. పేదల సమస్యలు తీర్చడమే అజెండాగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.ఇది పేదల ఆరోగ్యాలకు భరోసాగా నిలిచే మానవీయ ప్రభుత్వం..పేదల కష్టాలు తీర్చే మంచి ప్రభుత్వమని మంత్రి రవికుమార్ పేర్కొన్నారు.





# గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ మృతి తీరని లోటు

సంతాపం తెలిపిన శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)**

అభినవ అన్నమయ్యగా పేరొందిన ప్రముఖ గాయకులు డాక్టర్ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్, ఆలూరు జయశంకర్, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివి ఎస్ వినోద్ కుమార్ తదితరులు తమ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ శ్రీగిరి దేవస్థానానికి సుపరిచితులని శ్రీగిరి బ్రహ్మోత్స వాలతో పాటు పలు కార్యక్రమాలలో ఆయన తన సుమధుర గానంతో భక్తులను తన్మయులను చేశారని పేర్కొన్నారు. బాలకృష్ణ ప్రసాద్ మృతి ఆధ్యాత్మిక సంగీత రంగాలకు తీరని లోటని తెలిపారు. గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ కుటుంబానికి వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# మోటారు బైకును ఢీకొట్టిన లారీ

అక్కడికక్కడే మృతి చెందిన మోటారుసైకిలిస్టు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 9)**

మండల పరిధిలోని చాగల్లు నయారా పెట్రోల్ బంక్ దగ్గరలో గల వల్లూరి కిషోర్ గేదెల డైరీ ఫామ్ వద్ద మోటారు బైక్ పై వస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కుమార్‌ను వెనుక వైపు నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రశాంత్ కుమార్ (27)కు తీవ్ర గాయాలు అయి అక్కడకక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న డైరీ ఫామ్ యజమాని వల్లూరు కిషోర్ తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశాడు. కిషోర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ బడ్జెట్

**నిలిపివేసిన పథకాల పునరుద్ధరణ**

2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంకు రూ.45 కోట్లు చెల్లింపులు కూడా చేశామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మాలిక్, మాబు, మీరావలి, రసూల్, ఖాదర్ బాషా, జబ్బార్, రఫీ, ముస్తఫా, మస్తాన్, పాంటింగ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఊరిలో ఆధార్ కార్డులు లేని వారు 108 మంది

వెలుగులోకి రావడంతో ఆధార్ ప్రత్యేక కేంద్రాల నిర్వహణకు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తోటపల్లి గూడూరు మండలం ఎంపిక గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయించారు. తోటపల్లి గూడూరు మండలం మల్లికార్జునపురంలో నిర్వహించిన స్పెషల్ ఆదార్ క్యాంప్ నకు గిరిజనులు పోటెత్తారు. మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆధార్ శిబిరంలో 132 మంది వివరాలు నమోదు చేసుకోగా వారిలో మల్లికార్జునపురానికి చెందిన వారే 108 మంది ఉన్నారు. తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి పంచాయతీ, ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయతీ చిన్న సంఘంలోనూ పెద్దసంఖ్యలో ఆధార్ కార్డులు లేని గిరిజనులు వెలుగులోకి...వారందరికీ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టారు సోమిరెడ్డి. వందలాది మంది గిరిజనులకు ఆధార్ కార్డులు లేని విషయం వెలుగు జూస్తుండటంతో మరిన్ని ప్రత్యేక శిబిరాల నిర్వహణకు సన్నాహాలు చేపట్టారు.

# ఉలవపాడులో నూతన టీ స్టాల్, స్నాక్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 9)**

మండల కేంద్రమైన ఉలవపాడులో మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె ఏజెస్ ఆహ్వానం మేరకు ఆదివారం చాయ్ తాగుదాం రా మామ నూతన షాపును కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, కరీం, ఖాదర్ బాషా, వెంకట్రావు, బెల్లం కృష్ణ మోహన్, తొట్టెంపూడి మాల్యాద్రి, బొడ్డు ప్రసాద్, జాజుల రవి, బడితల శివప్రసాద్, దార్ల యలమందమ్మ, చిరితోటి గిరిబాబు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







# నేడు డయల్ యువర్ డిఎం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 9)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రధాన కార్యాలయం, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు సోమవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పొదిలి డిపో మేనేజర్ వి శంకర్రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పొదిలి డిపో పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకొని పొదిలి డిపో అభివృద్ధికి తమ విలువైన సలహాలు, సూచనలను తన మొబైల్ నెంబర్ 9959 225700 నకు ఫోన్ చేసి డయల్ యువర్ డిఎం కార్యక్రమం ద్వారా తెలుపగలరని ప్రజలందరిని కోరారు. ప్రజలు, ప్రయాణికులు పొదిలి డిపో బస్సులు తిరుగు ప్రదేశముల వారు పొదిలి డిపో బస్సులలో వారి వారి గమ్య స్థానాలకు ప్రయాణించేవారు వారి యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు తెలుపుచూ ఈ కార్యక్రమం ఉపయోగించుకోవాలని ఆశిస్తున్నామన్నారు. పత్రికా విలేకరులు కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరారు. మీరు ఇచ్చే సలహాలు సూచనలు తమకెంతో విలువైనవన్నారు. సాధ్యమైన వాటిని అమలు చేయుటకు తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామని డిపో మేనేజర్ వి శంకర్రావు తెలిపారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 9)**

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పొదిలి కోర్టు సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మిస్ వి ప్రత్యూష అన్నారు. స్థానిక యస్‌సి బాలికల వసతి గృహంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి, ఫోక్సో చట్టం పై వివరించారు. ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.

# బధిరులకు సాయమందించేందుకు ముందుంటాం

సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)**

ప్రకాశం జిల్లా బధిరుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్, ఎలక్షన్స్ మన ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో నిర్వహించే భాగంలో ప్రకాశం జిల్లాలోని బదిరులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ పాల్గొని జిల్లాలోని బదిరుల అందరికీ ఎటువంటి సమస్య వచ్చినా నేను తప్పకుండా సహాయపడతానని హామీ ఇవ్వడం జరిగింది. మన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మీకు కూడా తప్పకుండా సహాయం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాల్గొని మీకు కావలసిన సహాయ, సహకారాలను అందించడానికి మా ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. తొలుత ఈరోజు పాల్గొన్న ప్రతి ఒక్క బధిరులకు మన సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ భోజనం చేసిన తర్వాతనే మీ ఇంటికి బయలుదేరాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బధిరుల సంఘ పెద్దలు ప్రెసిడెంట్ పి. శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ ఎం. రాజేంద్ర, సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష, నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారేళ్ళ సుబ్బారావు, జనసేవ శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా బధిరుల సంఘం సభ్యులు, సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య అతిథులను సత్కరించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 9)**

ఆదివారం పొదిలి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐఏఎస్ అధికారి ఆరీజ్ అహమ్మద్, చీరాల సివిల్ జడ్జి ఎస్ రెహానా, అమెరికాలో సాఫ్ట్ వేర్ గా వున్న శ్రీధర్‌ని కలిసి మానవత పొదిలి శాఖ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను వివరించి సేవా సంస్థ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మానవత కమిటీ ఛైర్మెన్ మువ్వల పార్ధసారధి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి కె యల్లమందారెడ్డి, డైరెక్టర్లు జి శ్రీనివాసులు, కరీముల్లా బేగ్, బీవి రెడ్డి, కిరణ్మయి, అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి అశోక్ బండి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# కోలాహలంగా సివీఎన్ రీడింగ్ రూం ఎన్నికలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)**

ఒంగోలు సివీఎన్ రీడింగ్ రూమ్ ఎన్నికలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఎనిమిది గంటల నుండి సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సీవీన్ రీడింగ్ రూమ్‌కు చేరుకున్నారు. దాదాపు 1,000కి పైగా సభ్యత్వం ఉన్న సివి ఎన్ రీడింగ్ రూమ్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఒంగోలులోని ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, జనసేన అధినేత కంది రవిశంకర్, బండారు మదన్, తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.







## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలులో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. అనంతరం జాలాది మోహన్ కవి, వ్యక్తిత్వ వికాసకులు) ఉపాధ్యాయులు పిల్లలతో నీతి కథలు సొంతంగా చెప్పించటం, చదివించడం జరిగింది. మోహన్ సమయస్ఫూర్తి గురించి పిల్లలకు వివరిస్తూ అప్పటికప్పుడు తట్టిన ఆలోచనను మనకి అనుకూలంగా ఇతరులు ఆమోదించే విధంగా వాడడం. దీనికి తెలివితేటలతో పనిలేదు. ఆలోచనకు తట్టిన మాటల్ని ఎదుటివ్యక్తి మాటలకు ధీటుగా సమాధానం ఇవ్వగలిగిన చతురత వుంటే చాలు. సమయస్ఫూర్తి వుంటే ఎలాంటి ఒత్తిడి వుండదు. ప్రతి ఒక్కరికీ సమయస్ఫూర్తి అవసరమన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరికి కూడా సూపర్ స్టార్ కృష్ణ కళా పరిషత్ తరపున మోహన్ పిల్లలకు పెన్నులు బహుమతిగా ఇవ్వటం జరిగింది. ప్రతి వారం పిల్లలతో గడుపుతూ వారికి మంచి మంచి కథలు, అలాగే తెలియని విషయాలు చెప్తూ, పిల్లలకు ఏదో ఒక గిఫ్ట్ వస్తువు రూపంలో ఇచ్చి ప్రోత్సహిస్తున్న జాలాది మోహన్ ఉపగ్రంథ పాలకురాలు పత్రికాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది యస్ అనిల్ బాబు, పి ఇమ్మానుయేలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల, మతాలకు అతీతంగా కమ్మవారి సేవా సంఘం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)

ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం నూతన కార్యాలయాన్ని ఒంగోలు నిర్మల్ నగర్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కమ్మ ప్రముఖులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీ కృష్ణ మాట్లాడుతూ తమ సంఘం కుల,మతాలకు అతీతంగా పనిచేస్తుందని అన్నారు. కేవలం సేవా రంగం కోసమే కమ్మవారి సేవా సంఘం పనిచేస్తుందని అన్నారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ముమ్మరం చేస్తున్నామని, తద్వారా సభ్యుల ఆర్థిక సహకారంతో సేవా కార్యక్రమాలను చేస్తామని అన్నారు. అందరి సహకారం తీసుకొని త్వరలో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయ ప్రారంభోత్సవంలో కమ్మవారి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, హర్షిని కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, ప్రతిభ కళాశాల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు,సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు,ఉపాధ్యక్షులు అబ్బూరి నవీన్, పావులూరి బాపయ్య చౌదరి,ట్రెజరర్ గార్లపాటి శ్రీనివాసరావు, కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతిరావు ,మహిళా అధ్యక్షురాలు వడ్డేమ్ పూడి సుజాత కార్యవర్గ సభ్యులు కరిచేటి చంద్రశేఖర్,కోటపాటి కాశీ రావు, గోగినేని శ్రీను, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డపాటి వెంకట్, దుగ్గినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రెటరీగా సిరిగిరి గోపాల్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 9)

మండలంలోని మాలపాడు గ్రామానికి చెందిన సిరిగిరి గోపాల్‌రెడ్డికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రెటరీ నియమించారు. గోపాల్‌రెడ్డికి మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రెటరీ నియమించినందుకు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ సేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# యువత కోసం వైఎస్సార్‌సీపీ ఉద్యమ బాట

**విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లితండ్రులతో కలిసి చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం**
**మార్చి 12న యువత పోరు పేరుతో జిల్లా కేంద్రంలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా**
**మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి**
**జిల్లా పార్టీ కార్యాలయంలో పలు నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలు, విద్యార్థి సంఘ నేతలతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ**




ఫొటో నెం. 13

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 9)

ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించుకుండా, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యార్థులను చదువులకు దూరం చేయడంతో పాటు నిరుద్యోగులను దగా చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణిగోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ఉద్యమబాట పట్టనున్నట్లు చెప్పారు. మార్చి 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లితండ్రులు, నిరుద్యోగులతో కలసి పోరుబాట చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆరోజు బుధవారం ఉదయం 10గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు వెళ్లి అక్కడ నిరసన తెలియజేసి కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ తలపెట్టిన 'యువత పోరు'కు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను పలు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, విద్యార్థి సంఘ నాయకులు, పార్టీ నాయకులతో కలసి కాకాణి ఆవిష్కరించారు. ఆదివారం నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు అన్ని రంగాల వారిని మోసం చేసినట్లుగానే విద్యార్థులను, యువతను కూడా మోసం చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు కంటతడిపెడుతున్న పరిస్థితులు ఏర్పడిందని చెప్పారు. ఫీజు రియింబర్స్‌మెంట్ లేకపోయేసరికి కళాశాల యాజమాన్యాలు ఫీజు బకాయిలున్నాయని విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వడం లేదని దీంతో పరీక్షలను రాయనివ్వడం లేదన్నారు. పరీక్షలు రాసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయన్నారు. దీంతో విద్యార్థులు ఇటు పరీక్షలు రాయలేక, అటు ఉన్నత విద్యను అభ్యసించలేక మానసికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సందర్భాల్లో తల్లితండ్రుల దగ్గర నుంచి అన్ని వర్గాల ప్రజల కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం చేయడం జరిగిందన్నరు. రెండు మూడు సందర్భాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకున్నా అప్పటి పరిస్థితులు దృష్ట్యా శాసనమండలి ఎన్నికలు రావడంతో వాయిదా పడిందన్నారు. అయితే ఇలోపు చంద్రబాబు మనసు కరిగి విద్యార్థులు, యువతపై కనికరిస్తారేమోననుకుంటే ఆయన ఈరోజు నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు విద్యనభ్యసించే అవకాశం లేకుండా చేసేటటువంటి దుర్మార్గమైన పరిపాలన చంద్రబాబుది అని చెప్పారు. విద్యార్థులు తమ భవిష్యత్తు బాగుండాలన్న ఉద్దేశంతో వారికి విద్యనభ్యసించడంలే ఇబ్బందులు ఉండకూడదని దివంత నేత డాక్టర్ వైఎస్సార్ ఫీజు రియింబర్స్‌మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆతరువాత ఈఫథకాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా ఇబ్బంది లేకుండా కొనసాగించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా కొనసాగుతుందని తలచి అనేక మంది విద్యార్థులు స్కూల్స్‌లో చేరడం జరిగిందన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున తల్లికి వందనం కింద నగదు జమ చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు తొలి సంవత్సరంలోనే రిక్తహస్తం చూపించారన్నారు. నాడు-నేడు కార్యక్రమాన్ని నీరు గార్చారని, అలాగే ఫీజురియింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఫీజు బకాయిలు చెల్లించకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రూ.8వేల కోట్లు ఖర్చుతో ఆంధ్రరాష్ట్రంలో 18మెడికల్ కళాశాలలను తీసుకొస్తే వాటిని ప్రైవేట్ పరం చేయడం, కొన్ని దగ్గర్ల మాకు సీట్లు అవసరం లేదని ఎంసీఐకి రాయడం వంటి దుస్సాహసం ఏ ముఖ్యమంత్రి కానీ ఏ ప్రభుత్వం కానీ చేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని లేని వారికి నిరుద్యోగ భృతి ద్వారా నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తానని చెప్పి మొండి చెయ్యిచూపించారన్నారు. విద్యార్థులు, యువకుల జీవితాలతో చంద్రబాబు చెలగాటమాడే విధంగా ప్రవర్తిస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు దుష్టపరిపాలన కొనసాగుతుందని దీంతో విద్యార్థులు, వారి తల్లితండ్రులు, యువకులు, నిరుద్యోగుల్లో ఆందోళన ప్రారంభమైందన్నారు. వారందరికి అండగా ఉండి టీడీపీ కూటమి ప్రభుత్వం మెడలు వంచి చంద్రబాబు ద్వారా నిధులు విడుదల చేయించి వారందరికి విద్య సజావుగా సాఫీగా కొనసాగించేవిధంగా అలాగే యువతకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రయతించడం లేని పక్షంలో పోరాడేందుకు వైఎస్సార్‌సీపీ నడుం బిగించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపైన మరింత ఉధృతం చేస్తామని ఇకనైనా చంద్రబాబు తనతపులు తెలుసుకుని విద్యార్థులు, యువకులతో చెలగాటం ఆడకుండా వారికి చెప్పిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 12న నిర్వహించే యువత పోరు కార్యక్రమానికి జిల్లా నలుమూల నుంచి విద్యార్థులు, వారి తల్లితండ్రులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైస్సార్‌సీపీ వెంకటగిరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిగమురళి, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అశ్రిత్‌రెడ్డి, నాయకులు వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర క్షేత్రమండలి బ్రాహ్మణ అన్నదాన సమాజ నూతన పాలకవర్గం

**ప్రమాణ స్వీకారం చేసిన ముదివర్తి వేంకటా చలపతిరావు**



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 9)

మండలంలోని చెన్నిపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ గంగా సర్వమంగళంబా సమేత శ్రీ సంగమేశ్వర క్షేత్రమండలి బ్రాహ్మణ అన్నదాన సమాజ నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా ముదివర్తి వేంకటా చలపతిరావు , ఉపాధ్యక్షులుగా బద్దిపూడి ఆదినారాయణ, రామచంద్రుని మల్లికార్జునరావు, మహిళా అధ్యక్షురాలిగా సింగరాజు ఉషారాణి మహిళా ఉపాధ్యక్షురాలిగా రామచంద్రుని హిమ కామాక్షి, ప్రధాన కార్యదర్శిగా మారెళ్ళ కృష్ణమూర్తి , సహ కార్యదర్శిగా గణపతిరాజు వెంకట మాల్యాద్రి , మహిళా సహకార దర్శిగా పొన్నలూరి సౌజన్య, కోశాధికారిగా పొందూరి మురళీకృష్ణ, సహా కోశాధికారిగా మద్దాలి వెంకట సుబ్బరామయ్య , ప్రమాణ స్వీకారం చేశారు. కార్యవర్గ సభ్యులుగా ముదివర్తి వెంకట శ్రీనివాసరావు చెన్నిపాడు, కొప్పరపు సుదానంద కందుకూరు, పైడిపాటి మారుతీ మోహన్ కనిగిరి, పవని వెంకట శివకుమార్ వేప గుంపల్లి , సింగంపల్లి శ్రీధర్ రావు కందుకూరు, సాధు చలపతిరావు కనిగిరి,మారెళ్ళ భక్తేశ్వర సుబ్రహ్మణ్య వర ప్రసాదరావు కనిగిరి, కందనూరి శ్రీనివాసమూర్తి పెదచెర్లోపల్లి , అల్లూరి శివ నాగరాజు శర్మ చెన్నిపాడు, న్యాయ సలహాదారుగా మద్దాలి జగదీష్ ఎల్.ఎల్.బి, ఆధ్యాత్మిక సలహాదారునిగా వాకాని శేషాచార్యులు, అభివృద్ధి సలహాదారుగా టంగుటూరి సుబ్బారావు, ఆర్థిక సలహాదారులుగా మన్నేపల్లి వరప్రసాదరావు, పైడిపాటి నరసింహారావు, కోవూరు గోపాలకృష్ణమూర్తి, ఎంపికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ముదివర్తి గోపాల్, సింగంపల్లి నాగేశ్వరరావు ఎంపికయ్యారు. బ్రాహ్మణ అన్నదాన సమాజం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం ప్రమాణం చేశారు.

## ప్రాంగణ ఎంపికలలో 206 మంది శ్రీ హర్షిణి విద్యార్థులు ఎంపిక







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)

శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆదివారం నాడు ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలలో మొత్తం 206 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. చెన్నైకు చెందిన సిఎట్ కంపెనీకి 116 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2.64 లక్షలు, చెన్నైకు చెందిన వ్యాబ్ కో కంపెనీకి 84 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2.16 లక్షలు, ఒంగోలుకు చెందిన చోలాస్ కంపెనీకి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 3 లక్షలు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని మరియు క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుంచి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ గోరంట్ల కవిత , ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధీరేష్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు మార్కాపురం పర్యటన వల్ల జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదుజ

**చూస్తా! చేస్తా! కల నెరవేరుస్తా! చేసేది నేనే!ఇది చంద్రబాబు తీరుజ**
**గత 30 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు చెప్పిందే! చెప్పిన సిబీఎన్‌జ**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్చార్జి, మార్చి 9)

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో గత 3.దశాబ్దాలుగా పాడిందే!పాడర ....అన్న చందంగా ఉందని,ప్రాజెక్టు నిర్వాసితుల గురించి గానీ, అదనపు నిధులు కేటాయించడం గురించి కానీ ఒక్క మాట కూడా మాట్లాడక పోవడం శోచనీయం, గర్హనీయ మని, వెనకబడ్డ మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తాం అని ఎన్నికల ముందు వాగ్దానం చేసి, జిల్లా ఏర్పాటు చేసే,! మార్కాపూర్ వస్తాను అని చెప్పి! నిన్న సభలో జిల్లా ఎప్పుడు ఏర్పాటు చేస్తారో ప్రత్యేకంగా చెప్పకపోవడం ,పశ్చిమ ప్రాంత ప్రజలను మోసగించడమే! నని, మార్కాపురం మెడికల్ కాలేజీ విషయం ప్రస్తావించకపోవడం దుర్మార్గమని ప్రకాశం జిల్లా ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం వచ్చి అనేక వరాలు ఇస్తారని భావిస్తే ఒక్క వరం కూడా ఇవ్వకుండా చూస్తా ,చేస్తా, కల నెరవేరుస్తా, చేసేది నేనే! అనే పడికట్టు పదాలు తప్ప మరో మాట మాట్లాడలేదని, పాడిందే ,!పాడరా... అన్న చందంగా చంద్రబాబు వ్యవహరించారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా మండిపడ్డారు.జిల్లాకు సంబంధించి అనేక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ఇతర వామపక్ష పార్టీల నేతలకు అధికార పార్టీ నేతలు ,అధికారులు అవకాశం కల్పించకపోవడం ప్రభుత్వ దుర్నీతి కి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు.మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణ పూర్తి గురించి డిగ్రీ చదువుతున్నఒక సాధారణ విద్యార్థిని రిషిత,ఒక మహిళా రైతు సుజాత ముఖ్యమంత్రిని ప్రశ్నించిన తీరు అబ్బుర పరిచిందని ఆయన వారిని అభినందించారు.సాధారణ మహిళలు చూపిన చొరవను అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు చూపక పోవడం దివాలా కోరుతు తనానికి నిదర్శనమని,నిన్న ముఖ్యమంత్రి మార్కాపురం పర్యటన వల్ల ప్రకాశం జిల్లాకి ఒరిగిందేమీ లేదని ,మూడు సాకులు, ఆరు అబద్ధాలుగా , ఆత్మ స్తుతి పరనింద లా కొనసాగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నిశితంగా విమర్శించారు.

# కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వం







ఫొటో నెం. 37, 38, 39, 40, 41, 42

## జీకేఎన్ కాలువ వెడల్పు బాధ్యత నేను తీసుకుంటా
## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
## మంచి మనసున్న వ్యక్తి మనకు ఎంపీగా ఉండటం మన అదృష్టం
## కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని విధాలా అభివృద్ధి
## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 9)

కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరులో ఆదివారం ఉదయం టిడిపి, జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, నెల్లూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌కి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముందుగా పార్టీ నాయకులందరూ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ఎంపీగా నన్ను, ఎమ్మెల్యేగా నాగేశ్వరరావుని గెలిపించిన తర్వాత ఒక్కసారైనా ఖచ్చితంగా వచ్చి, మమ్మల్ని గెలిపించినందుకు మీ అందరిని చూడాలని కోరికతో ఈ సమావేశం ఆత్మీయ సమావేశం పెట్టడం జరిగిందన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇలాంటి ఆత్మీయ సమావేశాలు త్వరలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే



నాగేశ్వరరావు కోరినట్లుగా గొట్టిపాటి కొండప నాయుడు కెనాల్ వెడల్పు చేసి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు వచ్చే బాధ్యతను నేను తీసుకుంటానని ఎంపీ భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల వారు వాటర్ ప్లాంట్ కావాలని కోరారు. కచ్చితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే బాధ్యతను వి.పి.ఆర్ ఫౌండేషన్ తీసుకుంటుందని, త్వరలో మా సభ్యులు గ్రామాల్లో పర్యటించి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటారని, ఏర్పాటు చేసిన తర్వాత వాటి పర్యవేక్షణ బాధ్యతను కూడా వి. పి.ఆర్ ట్రస్ట్ ద్వారా చూసుకుంటామని ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన నియోజకవర్గంలో ఎలక్షన్ ముందు ప్రజలకు ఏవైతే హామీలు చెప్పామో అవి నెరవేర్చి ప్రజల మనసులు గెలవాలని ఒక ఆలోచనతో ఈరోజు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం తీసుకొచ్చిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన సాగిస్తుందని, గత ప్రభుత్వంలో చేసిన విధ్వంసాన్ని గాడిలో పెట్టి, ప్రజలకు అవసరమైన సహాయ , సహకారాలు అందించాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ , కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యంగా మన నియోజకవర్గంలో బిపిసిఎల్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా నిరుద్యోగులుగా ఉన్న యువతీ యువకులకు తప్పకుండా ఉపాధి లభిస్తుందని, నియోజకవర్గ పారిశ్రామికంగా చాలా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని, నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో రాళ్లపాడు ప్రాజెక్టు ద్వారానే మంచినీటి సరఫరా జరుగుతుందని, కానీ ప్రస్తుతం రాళ్లపాడు ప్రాజెక్టులో 12 అడుగుల మేర నీరు ఉందని రాబోయే వేసవి కాలంలో నియోజకవర్గంలో నీటి ఇబ్బందులు లేకుండా జీ.కేఎన్ కాలువ వెడల్పు చేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఎంపీని కోరారు. కందుకూరు నియోజకవర్గంలో కూడా చాలా ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉన్నందున వి పిఆర్ ట్రస్ట్ ద్వారా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఎంపీకి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు





అందరూ కలిసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కృషి చేశారని తెలిపారు.. అధికారంలోకి వచ్చాక కూటమి ధర్మాన్ని పాటిస్తూ అందరి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపటానికి కృషి చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరాం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్ర ప్రజలు రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించగల ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడుని నమ్మి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని, వారి నమ్మకానికి తగ్గట్లుగా రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బూర్సు మాలకొండయ్య, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి మాలకొండయ్య ని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీరెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ,పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు,నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

---

# కార్మికులు పోగొట్టుకున్న చట్టాలు తిరిగి సాధించాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)

కార్మికులు పోగొట్టుకున్న చట్టాలు తిరిగి సాధించాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. టంగుటూరు ఏఐటియుసి నియోజకవర్గ సమావేశం ఆదివారం గద్దల బాలకోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు యాసిన్, కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్ , జిల్లా కేంద్రం నుంచి హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు ఏఐటిసి ఆవిర్భావం అనంతర కార్మిక చట్టాలు సాధించటం పరిణామాలు వివరించారు. నియోజకవర్గ కార్యదర్శి ప్రభాకర్ గత మూడేళ్లుగా జరిగిన కార్యకలాపాలను తెలియజేశారు. అధ్యక్షులు యాసిన్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక వైఖరులను తెలియజేశారు. అన్ని రంగాల్లో కార్మికులను భాగస్వామ్యలను చేసి పోరాడి పోగొట్టుకున్న చట్టాలను తిరిగి సాధించాలని పిలుపునిచ్చారు. కార్మిక శ్రేయో రాజ్యం స్థాపనకు కార్మికులు కావాలని ఉద్ఘాటించారు. నియోజకవర్గస్థాయిలో మరిన్ని యూనియన్లను స్థాపించి కార్మికులను పోరాటాలకు సంసిద్ధం చేయాలని పిలుపు పిలుపునిచ్చారు. సహాయ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా భవన నిర్మాణ యూనియన్‌ను ఆటో కార్మిక యూనియన్‌ను మునిసిపల్ యూనియన్ స్థాపించి పోరాటాలు చేయాలని , అందుకు జిల్లా నాయకత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహకరిస్తుందని తెలిపారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరా రెడ్డి ప్రసంగిస్తూ ఏఐటియుసి చేసే అన్ని పోరాటాలకు పార్టీ అండదండలిస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ, ట్రేడ్ యూనియన్ల సభ్యులు సానుభూతిపరులు, హేతువాద సంఘ రాష్ట్ర నాయకులు బేగ్, తదితర నాయకులు హాజరయ్యారు.

# ఏపీ ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)



ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆశయ సాధనకు ప్రతి ఒక్క సమస్యను అధ్యయనం చేసి పరిష్కారం కోసం ప్రభుత్వం వద్ద ఉంచుతామని ఏపీ ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ తెలిపింది. ముందు సంస్థాగతంగా బలపడి ఆ తర్వాత ఉద్యోగుల సమస్యలపై అసోసియేషన్ వాణి వినిపిస్తామన్నారు. అసోసియేషన్ బలోపేతానికి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు కోరుతామన్నారు. ప్రతి ఒక్క ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఏపిజీఓఈఏను ఆదరించి ఆశీర్వదించాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆలోచనకు తగ్గట్టుగా వారి ఆశయ సాధనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఏర్పాటు అయినట్లు ఆ అసోసియేషన్ వ్యవస్థాపకులు అల్లం సురేష్ బాబు, పాణ్యం వేణు, పి.బి బాలసుబ్రమణ్యంలు సంయుక్తంగా తెలిపారు. నూతనంగా ఏర్పాటైన అసోసియేషన్ విధి విధానాలను తెలుపుతూ ఆదివారం విజయవాడ వేదికగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరడంలో వివిధ శాఖల్లో కష్టపడి పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సరైన గౌరవం ఆదరణ కరువైన తరుణంలో అనేక సంఘాలు ఉన్నప్పటికీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి వారి వాదనను, బాధను సరైన రీతిలో సరైన సమయంలో ప్రభుత్వం వద్దకు తీసుకుని వెళ్లి పరిష్కరించే దిశగా పలు సంఘాల సీనియర్ల సలహాలు సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పొరుగు సేవల ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేసే ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అందులో పనిచేసి సిబ్బంది వారు పడుతున్న కష్టం వారి సమస్యను అధ్యయనం చేసి పరిష్కారం కోసం న్యాయమైన సామరస్య ధోరణి ద్వారా ప్రభుత్వం వద్ద నుంచి పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆశయ సాధనకు వారి ఆలోచనకు తగ్గట్టుగా ఏర్పాటు అయిన అసోసియేషన్ను తొలుత సంస్థాగతంగా అన్ని జిల్లాల్లో బలోపేతం చేసుకుని రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు తోపాటు అసోసియేషన్ బలోపేతానికి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు సలహాలు సూచనలు సైతం తీసుకుంటామని వారు తెలియజేస్తూ అసోసియేషన్ బలపడిన తర్వాత ఉద్యోగుల ప్రతి సమస్యను ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా పాటుపడతామని తెలిపారు. ఇప్పటిదాకా దగా పడ్డ ఈ రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ వారి ఆలోచనకు తగ్గట్టుగా ఆయా కీలక శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలోని అందరి ప్రోత్బలంతో వారి వారి ఆలోచనలకు తగ్గట్టుగా నూతనంగా పురుడు పోసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆదరించి ప్రతి ఒక్కరూ గుర్తించాలని అసోసియేషన్ ద్వారా ప్రతి ఒక్కరు సమస్యలు పరిష్కరించుకొని లబ్ధి పొందాలని సురేష్ బాబు వేణు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు.

## వైసిపి కార్యకర్తకు... అండగా ఉంటాం
## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 9)

ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి..ల్యాండ్రి బండిని కోల్పోయిన నెల్లూరు మూడో డివిజన్ వైసీపీ కార్యకర్త ధోబి ప్రసాద్‌ను పరామర్శించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ , ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ అండగా నిలిచి నూతన ల్యాండ్రి బండిని అందజేశారు. నూతన ల్యాండ్రీ బండిని అందుకున్న ప్రసాద్. చంద్రశేఖర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ తిరిగి తన వృత్తిని కొనసాగించుకుంటూ..ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా కుటుంబ పోషణ జరుపుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఎస్‌పీఎన్ శ్రీనును పరామర్శించిన చేజర్ల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 9)

మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఎస్‌పీఎన్ శ్రీను అనారోగ్య కారణంగా హాస్పటల్లో చికిత్స పొంది, కోవూరు మండలం పడుగుపాడులోని లక్ష్మీనారాయణ పురంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకొనుచుండగా, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ఈరోజు వారిని వారి నివాసంలో పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరు విజయ్, గొర్రెపాటి నరసింహ, ఇందుపూరు మురళి కృష్ణరెడ్డి, గుంజి శ్రీహరి, వావిళ్ళ భాస్కర్, కాటం గారి అదెయ్య, దుర్గా ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## శ్రీలక్ష్మి శ్రీనివాస దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)

ఒంగోలులోని కర్నూలురోడ్డు పాల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి శ్రీనివాస దాబాను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రారంభించారు. దాబా యొక్క ప్రత్యేకతల గురించి నిర్వాహకులు హర్షవర్ధన్, శివప్రసాద్‌లను అడిగి తెలుసుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు కూడా సరికొత్త రుచులను కోరుకుంటున్నారని, అందుకు తగ్గట్లుగా ఐటమ్స్ తయారుచేసి అందించాలని సూచించారు. శ్రీ వెంకటరమణ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, డివిజన్ కార్పొరేటర్ నాగభూషణం తదితరులు డాబా నిర్వాహకులను అభినందించారు.

# వీపీఆర్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం






ఫొటో నెం. 53, 54, 55, 56

**విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయటం**
**తనకు చాలా సంతోషంగా ఉంటుంది**
**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**
**వి.పి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ చేసిన ఎంపీకి**
**నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 9)

విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయటం నాకు చాలా సంతోషంగా ఉంటుందని, వీపీఆర్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంలో ఆదివారం ఉదయం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని సుమారు 150 మంది వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్స్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చాలా సంవత్సరాల నుంచి మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని కోరారని, తమ సభ్యులు ఆయా గ్రామాల్లో పర్యటించి త్వరలో వాటర్ ప్లాంట్‌లు ఏర్పడే విధంగా కృషి చేస్తారని మరియు వాటి పర్యవేక్షణ బాధ్యతను కూడా ట్రస్ట్ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ నెల 23వ తేదీన ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంపీకి, నియోజకవర్గంలో వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేస్తున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ ద్వారా కుల, మతాలకు అతీతంగా పేద పిల్లలను చదివించటం, నిరుద్యోగులకు బాసటగా వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం, నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీ రెడ్డి , బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, చిత్తారి మల్లికార్జున, పొట్టేళ్ల మురళి, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు మరియు నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మల్ నగర్‌లో కమ్మవారి కార్యాలయం ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 9)

నిర్మల్ నగర్‌లో జరిగిన కమ్మవారి కార్యాలయం ఓపెనింగ్‌లో భాగంగా కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు. హర్షిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ చేతుల మీదుగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం హర్షిని కళాశాలలో చదువుతున్న మండవ దాత్ర జాకీ ఫీజు నిమిత్తం రూ.30,000, ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న చుండూరి లాస్య ప్రియకి రూ.15,000, చైతన్య స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న విక్రమ సింహకి, ఐదవ తరగతి చదువుతున్న అప్పలనేని ఆత్వ కలకి కలిపి రూ.25,000 వేల రూపాయలు అందించారు. అలాగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడి పోటీల్లో ప్రకాశం జిల్లా తరఫున కడప జిల్లా పులివెందులలో పాల్గొనుచున్న బాల,బాలికలకు ఖర్చు నిమిత్తం 20.000 ,సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలలో పాల్గొన్న నాయకులు





(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 9)

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ జీవధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డికి గ్రామ ప్రజలు, ఆలయ పెద్దలు స్వాగతం పలికారు. వేద పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు కుటుంబ సభ్యులు, ఆలయ పెద్దలు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డిలను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఉపసర్పంచ్ జిలాని



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 9)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మార్కాపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరేడు గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







### బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిట్టా తిరుమల

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 9)

మండల పరిధిలోని కరేడు గ్రామం 1 సచివాలయం నందు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిట్టా తిరుమల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన నేషనల్ అవార్డ్స్ సాధించిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. అదేవిధంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి మహిళలందరికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం చేయడానికి డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి చిట్టా తిరుమల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, డ్వాక్రా యానిమేటర్స్, మహిళా పోలీసులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# పల్లెల్లో కానరాని పారిశుధ్యం

### నిరుపయోగంగా డంపింగ్ యార్డ్ లు చెత్త సేకరణ ఆటో రిక్షాలు ఎక్కడ?





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 9)

మండలంలోని గ్రామాలలో ఎక్కడ పారిశుధ్యం కనపడడం లేదు. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అని పేరు చెపుతుంటే అవి కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమైంది . గ్రామాలలో డంపింగ్ యార్డ్ లు ఉన్నా చెత్త రోడ్డు పక్కన పడేయడం వలన అవి కుళ్ళి కంపు కొడుతూ దోమలు, ఈగలు వ్యాప్తి చెంది చుట్టుపక్కల ఉన్న ఇండ్లలోని ప్రజలు వ్యాధులు సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అని పిలుపునిచ్చారు కానీ గ్రామాలలోని మురికి కాలువలో పూడిక తీయకుండా ఉండటంతో దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ, వ్యాధుల సోకుతున్నాయి. కొన్ని గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మించి, పక్కన కాలువలు వేయకుండా ఉండటంతో మురుగునీరు నిల్వ ఉండి ఆ నీరు రోడ్డుపైకి చేరి దుర్వాసన వస్తుంది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అంటూ ప్రకటనలు గుర్తిస్తున్నారు. తప్ప ఆచరణలో అందుకు విరుద్ధంగా ఉంది మండలంలోని ఏ ఒక్క గ్రామంలోనూ డంపింగ్ యాడ్లు వినియోగంలో లేక గ్రామాల్లోని చెత్త చెదారాలను డంపింగ్ యార్డ్ స్థలం వద్ద, రోడ్లు వెంట పడవేస్తున్నారు. ఈ చెత్త నిల్వ ఉండటం వలన విష జ్వరాలు మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఉపాధి హామీ నిధులతో గ్రామాలలో సంపద తయారీ కేంద్రాలు నిర్మించేందుకు గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్న అవి ముందుకు సాగటం లేదు. వాస్తవానికి పారిశుద్ధ్య కార్మికుల ద్వారా తడి, పొడి చెత్తను తరలించి చెత్త సంపద తయారీ కేంద్రాలలో వేరువేరుగా వాటిని ప్రాసెస్ చేసి ఎరువులు తయారు చేయాల్సి ఉంది. గ్రామాల్లోని చెత్త సంపద తీసుకునేందుకు గాను ఆటో రిక్షాలను ఉపయోగించి పారిశుద్ధ్య కార్మికుల ద్వారా తడి ,పొడి చెత్తలను ఇళ్ల నుంచి తీసుకొని చెత్త సంపద కేంద్రానికి తరలించేవారు కానీ అవి వినియోగించకపోవడం వలన గ్రామాలలో చెత్త ఎక్కడపడితే అక్కడ వేయటం వలన అవి కుళ్ళి దుర్వాసన వస్తుంది. ఇకనైనా సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని డంపింగ్ యార్డ్‌లను ,సైడ్ కాలువలు ,చెత్త సంపద ఆటో రిక్షాలను ఏర్పాటు చేయాలని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.





# ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వ పాలన

## రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 9)

పేదల సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని 27 మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎటువంటి కష్టం రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమాన్ని అందిస్తుందన్నారు., గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులను చెల్లిస్తూనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను నాలుగు వేలకు పెంచడం, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘ నిధులను పంచాయతీలకు అందించకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దశ నుండి 15వ ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయతీలకు పంపినటువంటి గొప్ప ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద బడికెళ్లే ప్రతి బిడ్డకు 15వేల చొప్పున కుటుంబంలోని అందరు బిడ్డలకు అందిస్తామన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. అలాగే రైతాంగానికి అన్నదాత సుఖీభవ పేరుతో 20 వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామన్నారు. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిన పెడుతూ, ఒక్కొక్క హామీని క్రమంగా నెరవేరుస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రుల సహాయ సహకారాలతో పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు. అలాగే త్వరలోనే రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు మొదలై రాజధాని పరిసర ప్రాంతాలు కళకళలాడే రోజులు వస్తున్నాయన్నారు.






అదేవిధంగా శాసనసభకు గౌరవమివ్వని, ప్రజాతీర్పుకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షంను ప్రజలు శాశ్వతంగా బహిష్కరిస్తారన్నారు. శాసనసభకు హాజరుకాకుండా పత్రికా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూ, శాసనసభ ద్వారా సమాధానం చెప్పమని కోరడం విడ్డూరమన్నారు. ఇది ప్రజల తీర్పును అవహేళన చేయడమేనన్నారు. ఈ విధమైన వింత పోకడలను, అప్రజాస్వామ్య విధానాలను విడనాడాలని ప్రతిపక్షానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గ వివిధ స్థాయిల నాయకులు అనేకమంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 9)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో ఆదివారం గ్రంధాలయ పాలకుడు డి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత వివిధ రకాల నీతి కథల పుస్తకాలు , జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ పెరుగుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయాన్ని పంపించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంధాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రిముఖ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 9)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భైరవకోనలోని త్రీముఖ దుర్గాంబ దేవిని బాపట్ల అడిషనల్ ఎస్పీ టీ పాండురంగ విఠలేశ్వర్, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఆర్ఓ నాగబాబు, ఆలయ అధికారులు, అడిషనల్ ఎస్పీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరకు కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 9)

మండలంలోని మద్రిపూడి, చిమట ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ఏపీ మార్క్ ఫెడ్ ,నాఫెడ్ ఆధ్వర్యంలో కందులను ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ రూ.7550లకు కొనుగోలు చేయడం జరుగుతుందని మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్లో కంది పంట నమోదు చేయించుకున్న రైతులందరూ ముందుగా గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద కందుల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉండాలని తెలియజేశారు. కందులు కొనుగోలు చేయాలంటే కందులలో తేమశాతం 12%, మట్టి పదార్థాలు 2%, కల్తీ గింజలు 3%, దెబ్బతిన్న గింజలు 3%, పాక్షికంగా దెబ్బతిన్న రంగు మారిన గింజలు 4%, అపరిపక్వ గింజలు 3%, పురుగు పట్టిన గింజలు 4% ఈ ప్రామాణికాలకు లోబడి ఉన్న రైతుల కందులను మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కొనుగోలు సమయంలో రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకొని రావాలని తెలియజేశారు. అదేవిధంగా కొనుగోలు చేసిన కందులకు రైతుల అకౌంట్లోకి నగదు వెంటనే జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు కందులను తక్కువ ధరకు దళారుల దగ్గర అమ్ముకోవద్దని, ప్రభుత్వం మద్దతు ధరకు సొసైటీల దగ్గర అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్రిపూడి, చిమట ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని గ్రామ రైతులు పాల్గొన్నారు.







## మిరియం వారి రిసెప్షన్‌లో నూతన దంపతులను ఆశీర్వదించిన పువ్వాడి



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 9)

స్థానిక నెల్లూరు రోడ్‌లోని పువ్వాడి కళ్యాణ మండపంలో మిరియం వారి రిసెప్షన్ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు హాజరై నూతన అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, టిడిపి నాయకులు ఆకుపాటి రమణయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు) మరియు టిడిపి నాయకులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శీలంవారిపల్లిలో వైభవంగా నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు

### అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 9)

చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ విమాన శిఖర గరుడ ధ్వజస్తంభ ప్రతిష్ట రాజగోపుర ప్రతిష్ట మహా పూర్ణహుతి కుంభ ప్రదక్షిణం జీవ కళావాహనం గోదర్శనం కుంభ దర్శనం కన్యాదర్శనం నీరజనం సర్వదర్శనం మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించింది. వేద పండితులు వేదమంత్రాలు నడుమ పూజా కార్యక్రమాలను టీటీడీ గోల్డ్ మెడలిస్ట్ శ్రీమాన్ నారాయణం వెంకట రమణ దీక్షితులు బృందంచే విజయవంతంగా పూర్తి చేశారు. అదేవిధంగా గ్రామంలోని గ్రామస్తులు బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సుప్రభాత సేవతో ప్రారంభించి వేద పండితులు నవగ్రహ పూజతో పాటు హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట రాజగోపుర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవము ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నాదస్వర మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కంకణ ధారణ నూతన యజ్ఞోపవిత సమర్పణ, జిలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. భక్తులకు వేద ఆశీర్వచనాలు, శేష వస్త్రాలు, స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, విజయ దంపతులు, కుమారుడు సాయి అభినయ్, భార్గవి దంపతులు, గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 14న జనసేన ఆవిర్భావ సభ సగర్వంగా చేసుకుందాం

### జనసేన మద్దతు దారులు,నాయకులు, వీర మహిళలు హాజరు కావాలి

### సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 9)

వందకి 100% స్ట్రైకింగ్ రేట్ తో విజయం సాధించిన తర్వాత మార్చి 14న చిత్రాడ,పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ సభకి జనసేన మద్దతు దారులు,నాయకులు, వీర మహిళలు హాజరుకావాల్సిందిగా కోరుతూ పామూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఛలో పిఠాపురం పోస్టర్ లాంచ్ చేశారు. పది సంవత్సరాలపాటు సామాన్య ప్రజలకు సమస్యల గొంతుకు తానై ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ , గత సంవత్సరం ఆవిర్భావ సభలో ఈ సారి గెలిచి ఆవిర్భావ వేడుక చేసుకుందాం అని తెలిపినట్లుగా వందశాతం స్ట్రైకింగ్ రేటుతో యావత్ భారతదేశం గర్వించదగ్గ స్థాయిలో సాధించిన విజయ వేడుకలలో జనసేన నాయకులకు వీర మహిళలకు ప్రతి ఒక్కరికి భాగస్వాములు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. దేశం గర్వించదగ్గ డిప్యూటీ సీఎంని ఇచ్చి పవన్ కళ్యాణ్‌ని ఎమ్మెల్యేగా గెలిచిన పిఠాపురంలో అభివృద్ధి చూసిన ప్రతి గడప సాదరంగా ఆహ్వానం పలుకుతుంది. జనసైనికులు సగర్వంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కనిగిరి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో జనసేన పార్టీ నాయకులు 12 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకకు వెళ్లడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికీ బస్సులు, ఆహార సదుపాయాలు కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో క్షేమంగా వెళ్లి క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నామని జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, మండల కమిటీలు, ముఖ్యమైన జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## దామచర్ల సత్యను కలిసిన బీద రవిచంద్ర





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 9)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ప్రకటించిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ తెలుగు యువత అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్ పేరు ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నివాసంలో దామచర్ల సత్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య ఎమ్మెల్సీ అభ్యర్థి బీద రవిచంద్ర యాదవ్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో దామచర్ల సత్య వెంట మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు ఉన్నారు.

## డయాలసిస్ కేంద్ర అభివృద్ధి పనులకు నీటి సంఘాల చైర్మన్ పాలపర్తి విరాళం

(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 9)

కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ద్వారా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో "డయాలసిస్ పనుల అభివృద్ధికి పామూరు నీటి సంఘామ్ చైర్మన్ పాలపర్తి రమణయ్య రూ.50,000(యాభై వేల రూపాయలు)విరాళం ఇచ్చారు. ఈసందర్భంగా జిల్లా టీడీపీ నాయకులు యస్.డి అమీర్ బాబు, మాజీ డీలర్ పాలపర్తి మస్తాన్,డీలర్ గంధం హరిబాబు ఉన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com